జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
సోమవారం 12, మే 2025
www.prajajyothinews.com

## దంతెల వాగు పూడ్చివేత



**మునగాల మే 11 (ప్రజా జ్యోతి):-** ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన వాగును కొందరు ఆక్రమించి, జెసిబి సాయంతో మట్టితో పూడ్చి వేసిన ఘటన తాడువాయి గ్రామ రెవెన్యూ శివారులో ఆదివారం చోటు చేసుకుంది. దంతెల వాగు గణపవరం చెరువుకి వరద వాగుగా ప్రసిద్ధి, సుమారు 100 ఎకరాల్లో ఈ వాగు విస్తరించి ఉంది. కాలక్రమేణ కబ్జాలతో వాగు కనుమరుగవుతోంది. వర్షాకాలం వర్షాలకు వచ్చే వరద ఈ వాగు గుండా వెళ్లి గణపవరం చెరువు నిండుతోందని రైతులు చెబుతున్నారు. అలాంటి చెరువు కొందరు ఆక్రమించి మట్టి పోసి చదును చేస్తున్నారు. గ్రామంలో రోజురోజుకు వాగులు, వంకలు కనుమరుగవుతున్నాయని రైతులు వాపోతున్నారు. అధికారులు ఇప్పటికైనా కబ్జాకు గురైన వాగులను సర్వే చేసి స్వాధీనం చేసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## కన్నుల పండుగగా లక్ష్మీనృసింహుల
# కళ్యాణ మహోత్సవం

### పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్ దంపతులు







**- దామరచర్ల, మే 11, (ప్రజాజ్యోతి ):** మండలంలోని ప్రసిద్ధిగాంచిన సంగమ క్షేత్రమైన వాడపల్లిలో వెంచేసియున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం లో ఆదివారం స్వామివార్ల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. స్వామి వారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం పురస్కరించుకొని జరిగిన కళ్యాణమహోత్సవంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ )ఆయన సతీమణి మాధవి, కుమారుడు ప్రసన్న కుమార్ రెడ్డి, మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రముఖ రైస్ మిల్లర్ గుడిపాటి నవీన్ దంపతులతో కలిసి పాల్గొన్నారు. పండితులు కళ్యాణ మహోత్సవాన్ని ఆగమ శాస్త్ర నియమాల ప్రకారం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణం అనంతరం స్వామి, దేవేరుల పల్లకి ఊరేగింపు ఉత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్షదైవంగా విరాజిల్లుతున్న లక్ష్మీ నరసింహుడి కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలన్నారు. మహిమాన్విత వాడపల్లి క్షేత్రాన్ని అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పొదిల శ్రీనివాస్, మీనాక్షి అగస్త్యేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొందూటి సిద్దయ్య, ఈఓ బి. జ్యోతి,గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## ఎప్ సెట్ ఫలితాల్లో జయ కళాశాల 141వ ర్యాంక్ కె.ఉజ్వన్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 11(ప్రజాజ్యోతి):** ఆదివారం వెలువడిన ఎప్ సెట్ ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచినట్లు జిల్లా కేంద్రంలోని జయ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జయ వేణుగోపాల్ తెలిపారు. ఆదివారం ఆ కళాశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఎప్ సెట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను అభినందించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో కె. ఉజ్వన్ 141వ ర్యాంక్,జి. తేజశ్రీ 266వ ర్యాంకును సాధించినట్లు తెలిపారు. వీరితోపాటు సిహెచ్. హన్షిత శ్రీ 695వ ర్యాంక్,టి. అమూల్య 913వ ర్యాంక్బి. లాస్య 917వ ర్యాంక్, పి. అమిత్ సూర్య 1948,బి. శివమణి 2270, డి జగదీష్ రాజు 2935, వై. ప్రదీప్ 3364, కె. సాయి నందన్ 3977, జి. నవదీప్ రెడ్డి 4003, సిహెచ్. కుశల్ రాజు 5044, సిహెచ్. అక్షయ భారతి 5583, కె. యామిని 5823, ఎం. హన్సిని 5843, వి. బిందువ ాధవి 6002, ఎస్. నక్షత్ర 6630, కె. పవన్ కుమార్ 7280, జి. సాయిరాం 8325, ఆర్. ప్రియదర్శిని 8328, ఎం. సాద్విక 8361, సిహెచ్. వైశాలిని 8449, జె. కీర్తన 8989, ఎ. కిషోర్ 9502వ ర్యాంక్ సాధించినట్లు తెలిపారు. మొత్తం 160 మంది ఎంపీసీ విద్యార్థులు ఈ పరీక్షకు హాజరు కాగా వీరిలో 1000లోపు 5గురు, 5 వేల లోపు 11 మంది, 10వేల లోపు 24 మంది, 25 వేల లోపు 53 మంది విద్యార్థులు ర్యాంకులను సాధించి అత్యుత్తమ ప్రతిభను కనబరిచినట్లు తెలిపారు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను, ఈ ఫలితాల సాధనకు కృషిచేసిన అధ్యాపకులను అభినందించారు. తమకు సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు . విద్యార్థులను అభినందించిన వారిలో కళాశాల డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## టీఎస్ ఎఫ్ సెట్ ఫలితాలలో రేస్ ర్యాంకుల పంట

### - రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన రేస్ విద్యార్థులు
### - విద్యార్థులను అభినందించిన చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి



**కోదాడ టౌన్ ,మే 11 ( ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం విడుదల చేసిన తెలంగాణ ఎఫ్ సెట్ ఫలితాలలో కోదాడ పట్టణానికి చెందిన రేస్ ఐఐటి, మెడికల్ అకాడమీ విద్యార్థులు ర్యాంకుల పంట పండించారు. ఎఫ్ సెట్ విభాగంలో కళాశాలకు చెందిన తిప్పన రోహిత్ రెడ్డి 1302, పోసాని వంశీ 1881, పల్లా సూర్య ప్రకాష్ 2976, యలగొండ దీపిక 3125, కట్టమూరి కీర్తన 4410, బాణాల మహా శ్రీ కౌశిక్ 4871, కుసుమ విక్షిత కుమార్ 4921, జనగాం ఓజస్వి 5472, సయ్యద్ హుజూఫా 5956, కొండ చక్రధర్ గౌడ్ 6338, అక్కినేపల్లి గగన్ కుమార్ 6482, కుంటి గొర్ల మణికంఠ 6635, షేక్ అంజుమ్ 7731, శివ జ్యోతి 7840, షేక్ సమీర్ 8656, బానోత్ మధు ప్రసాద్ 8934, సన్నీ 9688 ర్యాంకులు సాధించారు. మెడికల్ విభాగం నుండి సన్నప రెడ్డి సిరి 8245, మహమ్మద్ మోహిసిన్ 9745 ర్యాంకులు సాధించినారు. ఈ సందర్భంగా రేస్ ఐఐటి మెడికల్ అక డమీ చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ,జాతీయ స్థాయి ఇంజనీరింగ్, మెడికల్ విభాగంలో ప్రతి సంవత్సరం అత్యుత్తమ ప్రతిభను కనబరుస్తూ ర్యాంకులు సాధిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందని భవిష్యత్తులో ఇంకా అత్యుత్తమ ఫలితాలను సాధించుటకు కృషి చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ర్యాంకుల సాధనలో కృషిచేసిన అధ్యాపకులను, విద్యార్థులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సెవెన్ వండర్స్ మిత్రమండలి ఆధ్వర్యంలో
# అన్నదానం

**కోదాడ టౌన్, మే 11 (ప్రజా జ్యోతి):**

సెవెన్ వండర్స్ మిత్రమండలి సభ్యుల సహకారంతో స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ ఆవరణలో పేదలకు అన్నదానాన్ని నిర్వహించారు. తమ మిత్రుడు కోటేశ్వర స్వామి ఇటీవల అకాల మరణంతో మృతి చెందడంతో అన్నదానం పుణ్యకార్యమని భావించి అతని జ్ఞాపకార్థం 200 మంది పేదల కడుపు నింపేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినందుకు తమ సెవెన్ వండర్స్ మిత్రమండలి సభ్యులకు ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ భారతి ట్రస్టు గౌరవ సలహాదారులు పందిరి సత్యనారాయణ ఉపాధ్యక్షులు యాద సుధాకర్, వెంపటి వెంకటరమణ, పత్తి నరేందర్, సాయి కొత్తూరి శ్రీనివాసరావు, రామ్మూర్తి, వంగవీటి రామారావు, పైడిమర్రి సుధాకర్, నారాయణ, శంకర్రావు, సెవెన్ వండర్స్ మిత్ర మండలి సభ్యులు



ఆగిర్ మధు, చల్లా అశోక్, రామకృష్ణ, ఎర్ర శ్రీనివాసరావు, అప్పన సతీష్, జగనీ ప్రసాద్, బెలీదే అశోక్ మహిళలు సునీత, రేఖ రాణి తదితరులు పాల్గొన్నారు.

# అదుపుతప్పి కారు బోల్తా

## -బైక్ ని తప్పించబోయి కారుకి తప్పిన పెనుప్రమాదం..



**హుజూర్ నగర్ మే 11 (ప్రజా జ్యోతి)** కారు అదుపుతప్పి ఇటుక బట్టిలోకి దూసుకుపోయిన ఘటన ఆదివారం హుజూర్ నగర్ మండలం గోపాలపురం గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హుజూర్ నగర్ పట్టణానికి చెందిన పల్లేటి సుందర్ గ్రాండ్ ఐ10 కారు ( TS 11EU 4472 )మి ర్యాలగూడ లోని బంధువుల వివాహానికి బయలుదేరారు. గోపాలపురం లోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ సమీపంలోకి రాగానే వెనక నుంచి హోండా గ్లామర్ బండి అడ్డుగా రావటంతో దానిని తప్పించ బోయి కారు అదుపుతప్పి ఇటుక బట్టీలను గుద్దుకుంది. కారు బెలూన్లు బెలూన్లు ఓపెన్ అయ్యేసరికి ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. పల్లేటి రాములమ్మకు వెన్నుపూస, కాలుకు గాయం కావడంతో సూర్యాపేటలోని సంపత్ కుమార్ హాస్పిటల్ కు తరలించారు.

# పెద్ద పడిశాలగ్రామంలో నరసింహస్వామి జయంతి ఉత్సవాలు



**గుండాల,11(ప్రజా జ్యోతి)** గుండాల మండల పరిధిలోని పెద్ద పడ శాల గ్రామంలో ఆదివారం నరసింహస్వామి జయంతి ఉత్సవాల ను ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు కృష్ణమోహనాచార్యులు ఉదయాన్నే ప్రాప్తకాలమందు అభిషేకం, అర్చన, సుదర్శన నరసింహ హోమం నిర్వహించారు. ఆలయ అర్చకులు మాట్లాడుతూ భక్తుల రక్షణకై నరసింహస్వామి స్థంభం నుండి ఆవిర్భ వించాడని తెలిపారు. భక్తుల కోరికలు తీర్చే భగవంతుడు అని కొనియాడారు . ఈ కార్యక్రమంలో భక్తులు గోలి యాదగిరి, లక్ష్మి, శివ, గన్న అంజమ్మ, తోట అరుణ, నాగరాజు, దేగల శ్రీనివాస్, కందుకూరి చందు పాల్గొన్నారు.

# అందాల పోటీలతో ప్రజాధనం దుర్వినియోగం

## -గొంగిడి మహేందర్ రెడ్డి



**గుండాల, మే 11(ప్రజా జ్యోతి)** యాదాద్రి భువనగిరి జిల్లా, గుండాల మండలం, పెద్ద పడి శాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గడ్డం రేణుకా దుర్గయ్య కుమారుడు శ్రీకాంత్ వివాహానికి మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. తరువాత ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు పూర్తయినప్పటికీ ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు ఏమీ చేయడం లేదన్నారు. 420 వాగ్దానాలు చేసి వాటిని అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. పెంచుతామన్న పెన్షన్లు, ఇస్తామన్న మహాలక్ష్మి పథకం కింద 2500 రూపాయలు ఎటుపోయాయన్నారు. రెండు లక్షల వరకు రుణమాఫీ అని చెప్పి 50% మాత్రమే పూర్తి చేశారన్నారు. కళ్యాణ లక్ష్మి కింద ఇస్తామన్న తులం బంగారం ఏమైందన్నారు. మాజీ ఎమ్మెల్యే సునీత ఆలేరు నుండి గుండాల వరకు రోడ్డు నిర్మాణం చేశారన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం లేదన్నారు. అందాల పోటీలు ఎందుకు, దాని వల్ల ఉపయోగం ఏంటి అని అట్టి కోట్ల రూపాయలను ప్రజా, రైతు సంక్షేమానికి ఉపయోగించాలని అన్నారు. ప్రజలసొమ్మును దుర్వినియోగం చేస్తున్నారు, ప్రజలను మోసం చేసుడు ప్రభుత్వానికి వెన్నతో పెట్టిన విద్య అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు పురుగుల మచ్చగిరి, కునగల్లగణేష్, కందుకూరిచందు, కునగల్ల ప్రశాంత్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాహక్కు చట్టాన్ని పక్కాగా అమలు చేయాలి

## - బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్




**మిర్యాలగూడ, మే 11,(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ వ్యాపార వ్యవస్థగా మారడాన్ని తీవ్రంగావ్యతిరేకిస్తున్నామని, విద్యా హక్కు చట్టాన్ని ప్రభుత్వం పక్కాగా అమలు చేయాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక బీసీ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలలో 25 శాతం పేద విద్యార్థులకు ఉచిత విద్యని అందించాలని నిబంధనలు ఉన్న వాటి అమలు మాత్రం నేటికీ శూన్యం తెలంగాణ రాష్ట్రంలో పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న కార్పొరేట్ మాఫియా దోపిడిని అరికట్టడంలో నేటికీ ప్రభుత్వాలు విఫలం అయ్యాయని ఆయన అన్నారు. ప్రైవేటుపాఠశాలల్లో పేద విద్యార్థులు చదు వుకునే అవకాశం ఈ తెలంగాణ రాష్ట్రంలో లేకుండా పోయిందని ఆయన అన్నారు. అడ్మిషన్ల పేరిట పెద్ద మొత్తంలో విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి డబ్బులు వసూలు చేయడమే కాక పాఠశాల ఫీజులు అత్యధికంగా ఉండడం వలన పేద మధ్యతరగతి విద్యార్థులు ప్రైవేటు పాఠశాల విద్య కి నోచుకోలేని పరిస్థితి ఏర్పడ్డదని ఆయన అన్నారు ప్రభుత్వం ఈసారైనా పేద విద్యార్థుల పక్షాన ఆలోచన చేసి విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి ప్రైవేటు పాఠశాలలో 25 శాతం పేద విద్యార్థులుచదువుకునేలా చర్యలు తీసుకొని అమలు చేసే బాధ్యత ప్రభుత్వానిదే అని ఆయన అన్నారు. ప్రైవేటు పాఠశాలలోవిద్యార్థులను చదివించాలిఅంటే తల్లిదండ్రులు అప్పులు చేసి పిల్లల్ని చదివించు కోవాల్సిన పరిస్థితి ఏర్పడ్డదని ఆయన అన్నారు. విద్య ని వ్యాపారం చేసి లక్షల రూపాయలుదోసుకుంటున్న యాజమాన్యాల పై చట్టరీత్యా చర్యలు తీసుకోకపోతే మాత్రం ప్రభుత్వంపై ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జయరాజ్, మురళీ యాదవ్, ఉపేందర్,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## డాక్టర్ రాజేందర్

**కోదాడ టౌన్ ,మే 11 (ప్రజా జ్యోతి):** వ్యాధులను నిర్లక్ష్యం చేయకుండా తరచూ పరీక్షలు చేసుకుంటూ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని శ్రీకర హాస్పిటల్ డాక్టర్ రాజేందర్ తెలిపారు. ఆదివారం కోదాడ పట్టణంలోని వెంకటేశ్వర థియేటర్ ప్రక్కవీధిలో ఉన్న శ్రీకర హాస్పిటల్ నందు ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని డాక్టర్ రాజ్ కుమార్ తో కలిసి ప్రారంభించి రోగులకు ఉచితంగా ఓపి, వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరిపి మందులను అందించారు. ఉచిత వైద్య శిబిరంలో 200 మందికి పైగా రోగులకు వైద్య సేవలను అందించారు. ఉచితంగా ఈసీజీ,రక్త పరీక్షలు జరిపి రోగులకు సేవలు అందించినందుకు గాను డాక్టర్ రాజేందర్ ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



# పేద మధ్యతరగతి ప్రజలకు సేవ చేయడమే లక్ష్యం

## - డాక్టర్ దాచేపల్లి సుధీర్ కుమార్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 11(ప్రజాజ్యోతి):** సూర్యాపేట జిల్లా,సూర్యాపేట పట్టణ,పరిసర ప్రాంత పేద,మధ్య తరగతి ప్రజలకు సేవ చేయడమే మన అమ్మ హాస్పిటల్ లక్ష్యమని మన అమ్మ హాస్పిటల్ ఎండీ డాక్టర్ దాచేపల్లి సుధీర్ కుమార్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని 44వ వార్డులో నూతనంగా నిర్మించిన వారి స్వంత భవనంలో మన అమ్మ హాస్పిటల్ ను డాక్టర్ సుధీర్ కుమార్ తల్లిదండ్రులు దాచేపలి లక్ష్మి అంజయ్య చేతుల మీదుగా ప్రారంభ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి మన అమ్మ హాస్పిటల్ ను ఆదరిస్తున్న ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా నిర్మించుకున్న భవనంలో మన అమ్మ హాస్పిటల్ ను తన తల్లిదండ్రులు,గురువులు,తనకు సహకరించిన వారందరి చేతుల మీదుగా ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందన్నారు. పేద మధ్యతరగతి ప్రజలకు తమ హాస్పిటల్ నందు తక్కువ ఖర్చుతో అత్యాధునిక ఆర్థోపెడిక్ సర్జన్ వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు తాము అందించే వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. మాతృ దినోత్సవ సందర్భంగా అమ్మలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంకినేని వెంకటేశ్వరరావు,పోతు భాస్కర్,జుట్టుకొండ సత్యనారాయణ,తూముల భుజంగరావు,ఇంద్రసేనారెడ్డి,డాక్టర్ చంద్రశేఖర్,డాక్టర్ హర్ష,డాక్టర్ రమేష్ చంద్ర,డాక్టర్ ఆనంద్ డాంగే,జిల్లా ప్రసాద్,జితేందర్,శ్రీనివాస్,ఉపేందర్,శ్రీనివాస్,ప్రసన్న,ఎగ్గడి శ్రీనివాస్,అంజయ్య,ఇంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మదర్స్ డే

**కోదాడ టౌన్, మే 11 (ప్రజా జ్యోతి):** కోదాడ బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ యేసయ్య ఆధ్వర్యంలో మదర్స్ డే ను ఘనంగా జరుపుకున్నారు మదర్స్ డే పురస్కరించుకొని తల్లి యొక్క విశిష్టతను తెలియజేశారు ప్రతి తల్లి పిల్లల క్షేమం కొరకు నిరంతరం ప్రార్థన చేస్తుందని పిల్లల పెంపుదల కొరకు ఖర్చవుతుందని ప్రతి తల్లి పిల్లల ఆరోగ్యం కొరకు తన ప్రాణాన్ని ధారపోస్తుందని అన్నారు మాతృమూర్తికి మించిన త్యాగమూర్తి ఎవరు ఈ ప్రపంచంలో లేరని తల్లిని ప్రశంసించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపాలిటీ క్రిస్టియన్ కోఆప్షన్ సభ్యురాలు శ్రీమతి వట్టిపాక జానకి ఏసయ్య, రిటైర్డ్ ఇన్స్పెక్టర్ శ్యాం బాబు, సీత జగ్గు నాయక్ మేరమ్మ, లలితాంబ భారతమ్మ స్రవంతి, సువార్తమ్మ గురమ్మ మేరీనా రాణి, సలోమి తదితర మాతృ మూర్తులు పాల్గొన్నారు.



# ఆల్ ఇండియా బంజారా సేవ సంగం ఆధ్వర్యంలో వీర జవాన్ మురళీ నాయక్ కు ఘన నివాళి







**మల్లేపల్లి,మే 11(ప్రజాజ్యోతి):** బంజారా సేవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని బస్టాండ్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరుకు భారత్ పాకిస్తాన్ మధ్య సరిహద్దుల్లో సాగుతున్న భీకర పోరులో వీరమరణం పొందిన వీర జవాన్ మురళీ నాయక్ కు జోహార్లు పలుకుతూ కొవ్వొత్తుల ర్యాలీతో చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ దేశ రక్షణలో వీర జవాన్ మురళీ నాయక్ ప్రాణ త్యాగం మరువలేనిదని అన్నారు. దేశ సరిహద్దులో దేశ రక్షణకై ఆయన చూపిన ధైర్య సాహసాలు గర్వకారణమని కొనియాడారు. వీర జవాన్ మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేపల్లి బంజారా సేవా సంఘం సలహాదారులు మాజీ ఎంపీటీసీ నేనావత్ లక్కీదాస్ నాయక్, మల్లేపల్లి మండల బంజారా సేవా సంఘం అధ్యక్షులు లాలునాయక్, ప్రధాన కార్యదర్శి సురేష్ నాయక్, లంబాడీల ఐక్యవేదిక నల్గొండ జిల్లా ఇంచార్జ్ కొర్ర నాగరాజు నాయక్, మాజీ ఎంపీటీసీ రాణి రాజు నాయక్,జగన్ నాయక్,మాజీ సర్పంచ్ శ్రీను నాయక్,భీమ్ సింగ్ నాయక్,రాములు నాయక్, బంజారా సేవా సంఘం నాయకులు పాండు నాయక్, ఎంఈఓ సాగర్ నాయక్,సుఖ్య నాయక్, భాస్కర్ నాయక్,శంకర్ నాయక్,రాంబాబు, రమేష్ నాయక్,శ్రీకాంత్, హన్మంతు, తదితరులు బంజార నాయకులు పాల్గొన్నారు.

# వేసవి సెలవల్లో పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి

## - ఎస్సై ప్రవీణ్ కుమార్



**మునగాల మే 11 (ప్రజా జ్యోతి):-** వేసవి సెలవుల్లో పిల్లల పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని, సెలవు రోజుల్లో హాయిగా గడపడానికి వివిధ చోట్లకి వెళుతుంటారు. వీధుల్లో ఆటలు ఆడుకోవడానికి, చెరువుల్లో, బావుల్లో, కాలువలో, ఈతకని, ద్విచక్ర వాహనాల పై స్వారీలు అంటూ కసరత్తులు చేస్తుంటారు. ఈ కరసత్తులు చేసే పిల్లలపట్ల తల్లిదండ్రులు జర జాగ్రత్తగా ఉండాలని మునగాల మండల ఎస్సై ప్రవీణ్ కుమార్ పిల్లలను దృష్టిలో పెట్టుకుని తల్లిదండ్రులకు జాగ్రత్తలను సూచించారు. అసలే ఎండాకాలం కావడంతో పిల్లలు దానిని లెక్కచేయకుండా ఆటలాడుతుంటారు. గ్రామీణ ప్రాంతాలలో ఉండే పిల్లలు చెరువుల్లో. బావుల్లో. ఈతలు అంటూ ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయి తల్లిదండ్రులకు దుఃఖాన్ని మిగిల్చిన సంఘటనలు లేకపోలేదు. తల్లిదండ్రులు పిల్లలను చెరువులు, బావుల వద్దకు వెళ్లకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలి. అవసరమైతే తమ పిల్లలకు దగ్గరుండి రక్షణ చర్యలు తీసుకుంటూ ఈత నేర్పించాలి. ఈత వచ్చిందని వదిలేస్తే ఈతరాని వారితోనే ప్రమాదం ఉంటుందని గ్రహించాలి. సరదాగా వెళ్లి విషాదం జరగకుండా చూసుకోవాలి.. ఎండలో ఆటలు ముప్పే... వేసవి సెలవులు పిల్లలందరూ కలిసి ఆడుకునే ఆటల పై ఆసక్తి చూపుతారు. క్రికెట్, గిల్లి దండ, గోలీల ఆటలతో పాటు పొలాల వెంట తిరుగుతూ ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండలో ఆటలు ఆడుతుంటారు. ఎండలు తీవ్రంగా ఉండడంతో వడదెబ్బ తగిలే ప్రమాదం ఉంటుంది. అందుకే తల్లిదండ్రులు తమ పిల్లలను ఎండలో తిరగనివ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అంటూ సూచిస్తున్నారు. ఇంటి ఆవరణలో చెట్ల నీడన చిన్నారులు ఆడుకునేలా చర్యలు తీసుకోవాలి. ఇంట్లోనే ఉండి ఆడుకునే ఆటలు ఎన్నో ఉంటాయి. చెస్, క్యారం బోర్డ్, వంటి ఆటల పై అవగాహన కల్పించాలి. ఇంటి పట్టునే ఉండేలా చేయడంతో ఈ ఆటలతో పిల్లల మేధస్సు పెరగడంతో పాటు ఆరోగ్యంగా ఉండేందుకు కృషి చేసినట్లు అవుతుంది.. మైనర్లకు వాహనాలు ఇవ్వక ూడదు.. సెలవు రోజులు కావడంతో అందరూ ఇంటి దగ్గరే ఉండే అవకాశం ఎక్కువగా ఉంటుంది. దీంతో పిల్లలు ఇంట్లో ఉండే వాహనాలు నడపడానికి ప్రయత్నిస్తుంటారు. పెద్దవారికి చెప్పక ుండా వాహనాలు తీసుకెళ్లడానికి. లేదా పెద్దలే తన పిల్లలకు సరదా కోసం వాహనాలు ఇవ్వడం పొరపాటుగా మారుతుంది. చిన్నారులు వాహనాలు తీసుకొని రోడ్డు ఎక్కి ప్రమాదాలు బారిన పడే అవకాశాలు ఉన్నాయి. పిల్లలకు ఇవ్వకుండా దూరంగా ఉంచేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉంది. తల్లిదండ్రులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు నేతలు



**నాంపల్లి, మే 11(ప్రజాజ్యోతి):** మండల తాజా మాజీ జెడ్పిటిసి సభ్యులు ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి మాతృమూర్తి ఇటీవల మృతి చెందిన విషయం పాఠకులకు విదితమే.. ఆదివారం మండలంలోని పసునూరు గ్రామ శివారులో జరిగిన దశదిన కర్మ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి, తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరీ కిషోర్, నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ సైది రెడ్డి, పలువురు ముఖ్య నేతలు పాల్గొని మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారితో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, తాజా మాజీ వైస్ ఎంపీపీ పానగంటి రజిని వెంకన్న గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పానగంటి వెంకటయ్య, పాత్రికేయులు గురుపాదం, అమరేందర్, రవీందర్, వినోద్ కుమార్, వెంకటయ్య, సైదులు, మహేష్, లింగస్వామి, నాయకులు కిరణ్, హరీష్, గిరి, నవీన్, తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# వైభవంగా జ్వాలా నరసింహుని కళ్యాణం

## - చిలుకూరులో జ్వాల నరసింహ స్వామి కళ్యాణంలో పాల్గొన్న భక్తులు





**చిలుకూరు మే 11 (ప్రజా జ్యోతి):** చిలుకూరు మండల కేంద్రంలోని గ్లోబస్ ఇంటర్నేషనల్ పాఠశాల సమీపంలో నెరసిన పురాతన జ్వాల నరసింహ స్వామి కళ్యాణ ాన్ని ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణాన్ని పొందూరి రమేష్-నర్మధ దంపతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తుమ్మలపల్లి వెంకటేశ్వర్లు , దొంతగాని వీరాస్వామి, కొండా నరేష్, పొందూరి సైదయ్య, కొడారు రాము, మాదారపు గోవిందు, నర్సయ్య, సుదర్శనం, కాసాని రమేష్, పూజారి పృధ్వి ఆచార్యులు పాల్గొన్నారు. తదనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఎంసెట్ లో మెరిసిన విద్యార్థిని



**గరిడేపల్లి,మే 11(ప్రజా జ్యోతి):** ఎంసెట్ 2025 ఫలితాలలో మండల విద్యార్థిని సత్తా చాటింది. ఇంటర్మీడియట్ ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని ఎంసెట్ ఫలితాలలో కూడా రాణించింది. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలానికి చెందిన బురుగు హాసిని అనే విద్యార్థిని 88/160 మార్కులతో 1280 ర్యాంక్ సాధించి రాష్ట్రంలో టాపర్ గా నిలిచింది. ఒకటి నుండి ఆరవ తరగతి లింగగిరి శాంతి స్కూల్,ఏడు ఎనిమిది తరగతులు సీటీ సెంట్రల్ చిల్లెపల్లి,తొమ్మిది,పది తరగతులు శ్రీ చైతన్య మిర్యాలగూడ, ఇంటర్మీడియట్ మదాపూర్ శ్రీ చైతన్య లో అత్యధిక మార్కులు సాధించింది. తల్లిదండ్రుల కష్టాన్ని చూసి ఎంతో ఇష్టంగా చదివి రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన హాసిని ని పలువురు అభినందించారు. యూపీఎస్సీ(సివిల్స్) సాదించటమే తన లక్ష్యంగా పెట్టుకున్నట్లు హాసిని తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎం ఎల్ ఏ బూడిద బిక్షమయ్య



**గుండాల, మే 11(ప్రజా జ్యోతి)** యాదాద్రి భువనగిరి జిల్లా, గుండాల మండలం, పెద్ద పడి శాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గడ్డం రేణుకా దుర్గయ్య కుమారుడు శ్రీకాంత్ వివాహానికి ఆలేరు మాజీ ఎం ఎల్ ఏ బూడిద బిక్షమయ్య హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్య క్రమమంలో మాజీ జెడ్పీటీసీ మందడి రామ కృష్ణారెడ్డి, మాజి సర్పంచ్ మాధర బోయిన శ్రీను, బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

## విద్యుత్ సరపరాకు అంతరాయం



**అనంతగిరి, మే 11 (ప్రజా జ్యోతి)** అనంతగిరి మండలం లోని చనుపల్లి సబ్ స్టేషన్ లో 11 కెవి పాలారం ఫీడర్ మీద చెట్టు కొమ్మలు తొలగించే కార్యక్రమం నిమిత్తం నేడు ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు పాలారం, పాలారం తండా మరియు రంగాయి గూడెం గ్రామాలలో మరియు శాంతినగర్ సబ్ స్టేషన్ లో అత్యవసర మరమ్మతుల కారణంగా శాంతినగర్ పరిధిలోగల శాంతినగర్, లకారం, బొజ్జ గూడెం తండ గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండును కావున విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని అనంతగిరి ఏఈ ప్రకటనలో తెలిపారు

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి:జిట్టా నగేష్



**చిట్యాల మే 11(ప్రజా జ్యోతి)** బీప్రజాస్వామ్య దేశంలో బానిసలుగా మార్చే, 4 లేబర్ కోడ్స్ ను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని కోరుతూ మే 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ విజ్ఞప్తి చేశారు. చిట్యాల మండల కేంద్రంలో ఆదివారం నాడు రైస్ మిల్లు, లారీ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్(సిఐటీయు)సభ్యులతో కలిసి సార్వత్రిక సమ్మె కరపత్రాలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రానికి ముందు తర్వాత ఎందరో కార్మిక నాయకులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని 12 గంటల విధానం తీసుకురావడం కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేయడం విడ్డూరంగా ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక యూనియన్ల రిజిస్ట్రేషన్లు, కార్మిక సమ్మె హక్కులను పాలకులు కాల రాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లారీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు అజీజ్ ,కార్యదర్శి కొండ్రెడ్డి నరసింహ, యూనియన్ నాయకులు అవిశెట్టి క్రిష్ణ,గునగంటి కృష్ణయ్య, పుల్లెంల యాదయ్య, పండుగ క్రిష్ణ,జడల ఊశయ్య, శివ, రవీందర్ రెడ్డి, అంజయ్య, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎంసెట్లో 27వ ర్యాంకు సాధించిన రిషి కుమార్



**మునగాల మే 11 (ప్రజా జ్యోతి):-** మునగాల మండలం కలుకోవ గ్రామానికి చెందిన బుర్రి శ్రీనివాసరావు- విజయలక్ష్మి దంపతుల కుమారుడైన బుర్రి రిషి కుమార్ తెలంగాణ ఎంసెట్ ఎంట్రన్స్ లో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో 27వ ర్యాంకు సాధించారు. ఎంసెట్లో మంచి ఫలితాన్ని సాధించిన రిషి కుమార్ ని తల్లిదండ్రులు, బంధువులు, మిత్రులు అభినందించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...



**నడిగూడెం, మే 11, ప్రజా జ్యోతి:** నడిగూడెం మండల కేంద్రంలో గల కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ఆదివారం పదవ తరగతి 2004 2005 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు అయినా హెచ్ఎం చిట్టి రాంరెడ్డి, పిడి రాంరెడ్డి, ప్రతాప్ రెడ్డి ,పద్మ, మీ రాజుద్దీన్, సుజాత లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాషా వేపూరి సుధీర్ దున్న ప్రదీప్ శివ, మేకల గంగరాజు, చారాల దనాచారి, యాకూబ్, జ్యోతి ,పార్వతి తదితరులు పాల్గొన్నారు

## వీర జవాన్ మురళి నాయక్ కు ఘన నివాళి



**మునగాల మే 11 (ప్రజా జ్యోతి):-** మునగాల మండలం బరకతి గూడెం గ్రామ ఆవాసమైన శ్రీనివాస నగర్ తండాలో గిరిజన ముద్దు బిడ్డలందరూ ఇండియా యుద్ధంలో అమరుడైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సత్యసాయి జిల్లాకు చెందిన అగ్నివీర్ మహారాజ్ మురళి నాయక్ కు కొవ్వొత్తుల తో ర్యాలీ నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని గిరిజన ముద్దుబిడ్డలు అందరూ సంతాపం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బానోతు సురేష్ బాబు, పవన్ నాయక్, మాలునాయక్, గోపీనాయక్, చరణ్ నాయక్, గుణశేఖర్, నితిన్ నాయక్, దేవేందర్ నాయక్, లిఖిత నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా అన్నదానం.



**మునగాల మే 11 (ప్రజా జ్యోతి):-** మునగాల మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ గంధం రాము నాగమణి దంపతుల పెళ్లిరోజు మరియు వారి కుమారుడు సుతిక్ష పుట్టినరోజు సందర్భంగా మునగాల మండలం ముకుందాపురం గ్రామంలోని ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక సేవ కార్యకర్త గంధం సైదులు మాట్లాడుతూ అన్నదానం మహాదానమని పేద అనాధ వృద్ధులకు,అనాధలకు ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాము కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలను ప్రభుత్వ బడిలో చదివించాలని తెలంగాణ ప్రభుత్వం చట్టం తీసుకురావాలి

### - బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్.



**మునగాల మే 11 (ప్రజా జ్యోతి):-** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యమైపోతున్నాయని ప్రభుత్వ విద్య వ్యవస్థ బలహీనపడుతుందని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామీణ పాఠశాలలో 20 మంది విద్యార్థులు మాత్రమే ఉంటున్నారని ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలను ప్రజా ప్రతినిధుల పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చట్టం తీసుకురావాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు చాలామంది కార్పొరేట్ ప్రైవేట్ స్కూళ్లలో ఫీజులు కట్టలేక ఆర్థికంగా చితికి పోయి అప్పుల పాలవుతున్నారని ప్రభుత్వ విద్యా వ్యవస్థ మీద ప్రభుత్వ ఉద్యోగులకు నమ్మకం ఉండాలని అలా చేస్తే ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతం అవుతుందని అన్నారు

## కాపర్ వైర్ చోరీ...కేసు నమోదు.

**మునగాల మే 11 (ప్రజా జ్యోతి):-** మునగాల మండల కేంద్రంలోని ఎన్ఎస్పి కాలువ ఎల్ 33 మొదటి స్టేజి లిఫ్ట్ ట్రాన్స్ఫార్మర్ లోని కాపర్ వైర్ ను మరియు ఆయిల్ ను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ జరిగిందని పంపు ఆపరేటర్ గడ్డం వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## యాదవ విద్యావంతుల వేదిక మండల అధ్యక్షుడుగా నరేష్



**చిట్యాల మే 11 (ప్రజా జ్యోతి)** యాదవ విద్యావంతుల వేదిక చిట్యాల మండల అధ్యక్షునిగా సాగర్ల నరేష్ యాదవ్ ఎన్నికయ్యారు. యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు చలకాని వెంకట్ యాదవ్,జిల్లా అధ్యక్షులు బెల్లి నాగరాజ్ యాదవ్ లు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం నా నియవకానికి సహకరించిన రాష్ట్ర నాయకులకు అలాగే మండల నాయకులు ధన్యవాదాలు తెలిపారుయాదవ విద్యావంతుల వేదిక బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

## ఎప్ సెట్ ఫలితాల్లో ప్రతిభ కళాశాల విద్యార్థులు ప్రతిభ



**సూర్యాపేట టౌన్,మే 11(ప్రజాజ్యోతి):** ఆదివారం వెలువడిన ఎప్ సెట్ ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబరిచినట్లు జిల్లా కేంద్రంలోని ప్రతిభ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ కె. వెంకట రెడ్డి, ప్రిన్సిపాల్ కె. సత్యంబాబు తెలిపారు. ఆ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఎప్ సెట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 2799వ ర్యాంక్ సాధించిన ఆ కళాశాల స్టూడెంట్ కె. అక్యుతను అభినందించి మాట్లాడారు. తమ కళాశాల విద్యార్థులు 9 మంది పదివేల లోపు ర్యాంకులను సాధించినట్లు తెలిపారు. ఇంటర్ వార్షిక పరీక్షా ఫలితాలతో పాటు ఎంట్రెన్స్ టెస్టులలో కూడా తమ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరుస్తున్నట్లు తెలిపారు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను, ఈ ఫలితాల సాధనకు కృషి చేసిన అధ్యాపకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.